భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

29, సెప్టెంబర్ 2026, మంగళవారం భారత్ సమాచార్

బాధిత కుటుంబాలకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శ





భారత్ సమాచార్, మెదక్ జిల్లా: ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ, బాధితుల కష్టాల్లో భాగస్వామిగా ఉంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మంగళవారం శంకరంపేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు.

విలేకరి తండ్రి మృతికి సంతాపం

శంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన విలేకరి తాటికొండ సుధాకర్ తండ్రి కృష్ణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి కృష్ణ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆపద వచ్చినా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

కీర్తన కుటుంబానికి పరామర్శ

అనంతరం జంగారాయి గ్రామానికి చెందిన బొమ్మరబోయిన కృష్ణ కుమార్తె కీర్తన ప్రైవేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కీర్తన మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గడ్డం సురేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బండెల ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ చౌటకూరి శ్యామ్, యూత్ అధ్యక్షుడు దుర్గం మహేష్‌గౌడ్, సిద్ధ రాములు, బండెల బన్ని, కరోల అనిల్, దేవదాస్, ముత్యాలు, భూపాల్‌రెడ్డి, గడ్డం నందు, నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపతి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు బండెల సుధాకర్, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, రామాయపల్లి సర్పంచ్ రేణుక తిరుపతి, మాజీ సర్పంచ్ గుగులోత్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ బాచుపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ తోట రమేష్, గజిట్లపల్లి ఉపసర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.